విలేకరులు కావలెను
చట్టం
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
- మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా

**హైదరాబాద్,ఫిబ్రవరి10 :** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి

మిగతా 2వ పేజీలో..



సంపుటి : 14 ● సంచిక : 30 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi బుధవారం 11 ఫిబ్రవరి 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

## శైవాలయాల్లో పెరుగుతున్న రద్దీ

**శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు**

**మంత్రులు , అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు**

**అమరావతి,ఫిబ్రవరి10 :** శ్రీశైలం సహా వివిధ శివాలయాల్లో శివరాత్రి భక్తుల రద్దీ, వసతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. శివారాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రులు, ప్రధాన కార్యదర్శి, డీజీపీలతో పాటు ఇతర అధికారులతో ఢిల్లీ నుంచి సీఎం సమీక్షించారు. శివరాత్రి నాటికి ఆలయంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హోం మంత్రి అనిత.. ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లు, వసతులపై అధికారులతో పర్యవేక్షించాలని సీఎం సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అలాగే, దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా.. సరైన వసతి లభించేలా కార్యచరణ అమలు చేయాలని ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయానికి చేరుకునే భక్తులకు ఇబ్బంది కలిగేలా, అగౌరవ పరిచేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. ÷రిళిజు రోజుకూ దేవాలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. శివరాత్రి పర్వదినం వంటి సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేసేలా ఇప్పటి నుంచే పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## అమరావతికి చట్టబద్ధతపై అమిత్‌షాతో చర్చ

**నిధుల విడుదల కోసం నిర్మలా సీతారమన్‌తో భేటీ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 :** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టాబడ్జెబ్జడెట్ రెండో దశ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అమిత్‌షాను సీఎం కోరినట్లు సమాచారం. దీంతో పాటు రాష్ట్రానికి చెందిన మరికొన్ని అంశాలపైనా కేంద్ర హోంమంత్రితో సీఎం చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలపై ఆమెతో చర్చించారు. సీఎం వెంట రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు.

## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం

**సిట్ విచారణతో రంగంలోకి దిగిన ఇడి**



**తిరుమల,ఫిబ్రవరి10 :** శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసులో భారీ ఆర్థిక అక్రమాలు, మనీ లాండరింగ్ జరిగినట్లు సిట్ విచారణలో తేలడంతో పీఎంఎల్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది. ఈ వ్యవహారంలో వందలాది కోట్లు చేతులు మారడంపై ఈడీ విచారణ జరపనుంది. అలాగే, మనీ ట్రయల్‌పైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దృష్టిసారించనున్నారు. కాగా, 2019 నుంచి 2024 వరకు టీటీడీకి సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ ఆధ్వర్యంలో

మిగతా 2వ పేజీలో..

## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

**నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ తదితర పార్టీలు**




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసులు అందజేశారు. అవిశ్వాసం నోటీసులపై 119 మంది ఎంపీలు సంతకాలు చేశారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ ఎంపీలు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలు అవిశ్వాసం నోటీసులపై సంతకాలు చేసేందుకు ఒప్పుకోలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చేందుకు టీఎంసీ నిరాకరించింది. సభలో తాము మాట్లాడేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తాజా బడ్జెట్ సమావేశాల సందర్భంగా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. భారత్-చైనా ఉద్రిక్తతలకు సంబంధించి ఆర్మీ మాజీ చీఫ్ నరవణె అముద్రిత పుస్తకంలోని అంశాలపై

మిగతా 2వ పేజీలో..

# పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్

- శాశ్వతంగా ఎత్తివేసేలా నిర్ణయం తీసుకోవాలి
- సాగునీటి ప్రాజెక్టులు, అంతర్ రాష్ట్ర వివాదాలపై చర్చ
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 :** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. ఏపీలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల అనుమతులు, ఆర్థిక సాయం, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల భవిష్యత్, తాగునీటి భద్రతకు ఇవి ఎంతో ముఖ్యమని సీఎం వివరించారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై పెండింగ్‌లో ఉన్న అంశాలతో పాటు, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపైనా ముఖ్యమంత్రి సవివరంగా చర్చించారు. సీఎం చంద్రబాబు ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్య అంశాలను ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్‌ను శాశ్వతంగా ఎత్తివేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ ఆర్డర్ వల్ల ప్రాజెక్టు అమలులో తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయని వివరించారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు వల్ల పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలన్నారు. అలాగే ఫేజ్-ఎఎ పనులకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఫేజ్-ఎఎలో భూసేకరణ, పునరావాసం, రక్షణ కట్టలు వంటి పనులు చేపట్టాల్సి ఉందని, దీనికి అదనంగా సుమారు రూ.32,000 కోట్ల నిధులు అవసరమని ముఖ్యమంత్రి తెలిపారు.

÷రిళిదావరి వరద జలాలను వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో ప్రతిపాదిత పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపైనా చర్చ జరిగింది. తాగు, సాగునీరు, పరిశ్రమల అవసరాలు తీర్చే కీలక ప్రాజెక్టుగా చెప్పుకొచ్చారు సీఎం. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా దీనికి అనుమతులు మంజూరు చేసి సాంకేతిక, ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య వంశధార నీటి వివాదం పరిష్కారించాలని కోరారు. వంశధార నీటి వివాద ట్రిబ్యునల్ (వీడబ్ల్యుడీటీ) తుది నివేదికను వెంటనే గెజిట్‌లో ప్రచురించాలని, దీని ఆధారంగా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని ముఖ్యమంత్రి విన్నవించారు. గోదావరి జలాల పంపకంపై ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య కొనసాగుతున్న వివాదంపై కూడా చర్చించారు. ఈ వివాదం పరిష్కారం కోసం గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు సీఎం. ఎగువ కృష్ణాపై కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తు

పెంపునకు చేపట్టిన చర్యలపై సీఎం తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే దిగువ ప్రవాహ జలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ ఎంపీలు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు

**యువత తీరుపై సజ్జన్నార్ హెచ్చరికలు**



**హైదరాబాద్,ఫిబ్రవరి10 :** బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు చేస్తున్న యువతకు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. నగరంలో యువకులు బైక్‌పై చేస్తున్న ప్రమాదకర విన్యాసాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో సీపీ సజ్జన్నార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. వాహనాలను బాధ్యతాయుతంగా నడపాలని సూచించారు. బైక్ మీద చేసే ఈ చిత్రవిచిత్రమైన విన్యాసాలు చూడటానికి థ్రిల్లింగ్‌గా అనిపించవచ్చుని.. కానీ అవి క్షణాల్లో ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడతాయని ఆయన హెచ్చరించారు. బైక్ మీద చేసే విన్యాసం..

మిగతా 2వ పేజీలో..

## మరో ఇద్దరు చిన్నారులకు పవన్ అండ

**వారి బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటన**

**అమరావతి,ఫిబ్రవరి10 :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. మరో ఇద్దరు అనాథ చిన్నారులకు ఆసరగా నిలిచారు.. పిఠాపురం నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న పవన్ కల్యాణ్.. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. అది చిన్నదయినా.. పెద్దదయినా.. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా 42 మంది అనాథ చిన్నారులకు తన జీతం మొత్తాన్ని ఆర్థిక సాయం రూపంలో

మిగతా 2వ పేజీలో..



## ఇప్పుడ కెనడా వంతు వచ్చింది

**ఇరుదేశాల మధ్య వంతెనపై ట్రంప్ పేచీ**

**వాషింగ్టన్,ఫిబ్రవరి10 :** కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. ఇప్పటివరకు అమెరికా నుంచి పొందిన అన్ని ప్రయోజనాలకు ప్రతిఫలంగా తిరిగి తమకు మూల్యం చెల్లించాలని.. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ నుంచి పొందిన వాటికి పూర్తి పరిహారం చెల్లించేవరకు కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్ ను అమెరికాలోని మిచిగాన్‌తో కలిపే గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెన ను బ్లాక్ చేస్తామని బెదిరించారు. 2014 లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఒబామా తెలివి తక్కువగా ఆలోచించి ఈ వంతెన నిర్మాణానికి కావల్సిన మినహాయింపులు ఇచ్చారని ట్రంప్ విమర్శించారు. వంతెన నిర్మాణానికి అయిన ఖర్చులో సగమైనా అమెరికాకు చెల్లించాలని, లేదా వంతెనపై ఇరుదేశాలకు సమాన యాజమాన్య హక్కులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కెనడాకు సూచించారు. వాణిజ్య ఒప్పందాల విషయంలో ఇరుదేశాల మధ్య ఇటీవల తలెత్తిన విభేదాల గురించి ట్రంప్ మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా తమ దేశం నుంచి పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి కెనడా వసూలు చేస్తున్న సుంకాలు ఆమోదయోగ్యమైన రీతిలో లేవని ట్రంప్ మండిపడ్డారు. అమెరికాను కాదని చైనాతో వ్యాపారం చేసేందుకు ఆ దేశం మొగ్గు చూపడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనికి వారు మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. వంతెన ప్రాజెక్టుకు సంబంధించిన వెబ్‌సైట్ ప్రకారం.. డెట్రాయిట్ నదిపై

మిగతా 2వ పేజీలో..

## మారుతీ కార్ల సర్వీస్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

**భారీగా దగ్ధమైన కార్లు...పెద్ద ఎత్తున నష్టం**

**హైదరాబాద్,ఫిబ్రవరి10 :** హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రముఖ కార్ల కంపెనీ సర్వీస్ సెంటర్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పలు కార్లు దగ్ధమయ్యాయి. రాజేంద్రనగర్ మారుతీ సుజుకీ సర్వీస్ సెంటర్‌లో ఈ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భారీ అగ్ని ప్రమాదం కారణంగా పరిసరాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ప్రమాదంలో పలు కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను ఆర్పేశారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని

మిగతా 2వ పేజీలో..

# నేటినుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

**అధికారులతో స్పీకర్ అయ్యన్న సమీక్ష**

**14 బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థికమంత్రి**

అమరావతి,ఫిబ్రవరి10 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11న బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10: 30కి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగించనున్నారు. సుమారు గంటసేపు స్పీచ్ ఉండే అవకాశం ఉంది. తరవాత 11: 30 గంటలకి బీఏసీ సమావేశం జరగనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించి ప్రధానంగా చర్చిస్తారు. 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఇక, ఈ నెల 14వ తేదీన 2026-27కి సంబంధించిన బ్జడెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టనున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వరుస సమావేశాలు నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహించే ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలపై స్పీకర్ అయ్యన్న సమీక్ష చేశారు. సీఎస్ విజయానంద్,

మిగతా 2వ పేజీలో..



# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి..
చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు.బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్టిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గు ర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ పక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజిపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

మొదటి పేజీ తరువాయి..
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చర్చకు పట్టుబట్టిన నేపథ్యంలో ఎంపీలు నిరసనలకు దిగి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ తీరుపై ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి పూనుకుంది. సాధారణంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆ ప్రకారం బ్జడెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బ్జడెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13న ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

## మరో ఇద్దరు చిన్నారుకలు పవన్ అండ

మొదటి పేజీ తరువాయి..
అందిస్తున్న ఆయన.. తాజాగా మరో ఇద్దరు చిన్నారుల బాధ్యతను స్వీకరించారు. పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు. ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న వారి దుస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వీడియో సందేశం పంపారు. ఆ చిన్నారుల వేదన పవన్ కల్యాణ్‌ని కదిలించింది. ఆ చిన్నారులకు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున.. ఇద్దరికీ రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ అధికారులని ఆదేశించారు. ఏ ఆధారం లేని చిన్నారులకు తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో చేర్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ బాధ్యతను కాకినాడ జిల్లా కలెక్టర్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అప్పగించారు.

## నేటినుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి..
వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సభ్యుల ప్రశ్నలు, వాటికి సమాధానాలపై సమీక్షించారు. డీజీపీ సహా పోలీస్ ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్న కీలక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలకు కల్పించే భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

## ఇప్పుడ కెనడా వంతు వచ్చింది

మొదటి పేజీ తరువాయి..
ఏర్పాటుచేసిన గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెనను కెనడియన్ ప్రభుత్వానికి చెందిన విండ్సర్-డెట్రాయిట్ బ్రిడ్జ్ అథారిటీ అనే సంస్థ నిర్మించింది.దీనికి అక్కడి ప్రభుత్వమే నిధులు సమకూర్చింది. ఈ ఏడాదిలో దీనిని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలు చేయడం గమనార్హం. అయితే ట్రంప్ ప్రకటనపై కెనడా ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## మారుతీ కార్ల సర్వీస్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

మొదటి పేజీ తరువాయి..
నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని, రెండు ÷ర్ ఇంజిన్లతో మంటలను ఆర్పేశారు. ప్రమాదంలో ఆ ఎ÷-లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి.

## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం

మొదటి పేజీ తరువాయి..
ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో తేల్చింది. ఈ నెయ్యి విలువ సుమారు రూ. 235 కోట్లుగా అంచనా. నెయ్యి కల్తీ వ్యవహారంలో విచారణ ముగించిన సిట్.. ఛార్జ్‌షీట్‌లో 36 మందిని నిందితులుగా చేర్చింది. వారిలో 12 మంది టీటీడీ ఉద్యోగులు ఉన్నారు. టెండర్లలో అక్రమాలు, హవాలా మార్గాల ద్వారా లంచాలు, అక్రమ లావాదేవీలు జరిగినట్లు విచారణలో బయటపడింది. ఈ క్రమంలో ఆర్థిక అక్రమాలు, నిధుల మళ్లింపుపై ఈడీ విచారణ చేపట్టనుంది. ఈ కేసుతో సంబంధం ఉన్న వారికి ఈడీ.. త్వరలోనే నోటీసులు జారీ చేసి విచారించనున్నట్లు సమాచారం.

## బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు

మొదటి పేజీ తరువాయి..
నూరేళ్ల ఆయుష్షుకు వినాశనం అంటూ ఆయన పేర్కొన్నారు. చిన్న ప్రమాదం జరిగినా జీవితాంతం మంచానపడాల్సి వస్తుందని సీపీ అన్నారు. అంతేకాకుండా, మీ వల్ల ఇతరులు కూడా ప్రమాదాలబారిన పడొచ్చని తెలిపారు. సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం.. రోడ్డు మీద హీరోయిజం చూపించాలనే ఆశతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సజ్జనార్ సూచించారు. బైక్‌పై స్టంట్లు చేస్తూ వెనుక కూర్చున్న వ్యక్తుల ప్రాణాలను కూడా రిస్క్‌లో పెడుతున్న ఈ చర్యలు చట్టరీత్యా నేరమన్నారు. ఇలాంటి వాటి వల్ల కేసుల పాలై సమస్యలను కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. 'బాధ్యతగా డ్రైవ్ చేయండి' అంటూ సీపీ సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# కాలేజియేట్ ఎడ్యుకేషన్ జె.ఎ.సి. చైర్మన్‌గా డా. కడారు సురేందర్ రెడ్డి


**కరీంనగర్ జిల్లా టి.జి.సి.జి.టి.ఎ. హర్షం**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 10 ,(చట్టం బ్యూరో) :** తెలంగాణ కాలేజియేట్ ఎడ్యుకేషన్ జె.ఎ.సి. (జాయింట్ యాక్షన్ కమిటీ) చైర్మన్‌గా డా. కడారు సురేందర్ రెడ్డి తిరిగి ఎన్నిక కావడం పట్ల టి.జి.సి.జి.టి.ఎ. అధ్యాపక సంఘం కరీంనగర్ జిల్లా బాధ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జె.ఎ.సి. నాయకత్వానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. అదేవిధంగా జె.ఎ.సి. సెక్రటరీగజనరల్‌గా ప్రొఫెసర్ జి. శ్రీనివాస్, అడిషనల్ సెక్రటరీగా ఎ. నాగరాజు, కో-చైర్మన్లుగా సులేమాన్ మరియు రమణారెడ్డి ఎన్నిక కావడం పట్ల జిల్లా సంఘ బాధ్యులు అభినందనలు తెలిపారు. కాలేజియేట్ విద్యారంగంలో అధ్యాపకుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన దిశగా నూతన నాయకత్వం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంఘ నాయకులు మాట్లాడుతూ, గతంలో డా. కడారు సురేందర్ రెడ్డి గారి సమర్థవంతమైన, దూరదృష్టితో కూడిన నాయకత్వంలో జె.ఎ.సి. కాలేజియేట్ విద్యారంగంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. అధ్యాపకుల సర్వీస్ సమస్యలు, బదిలీలు, పదోన్నతులు, వేతనాలు, ఇతర సంక్షేమ అంశాలపై జె.ఎ.సి. చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వంతో జరిగిన చర్చల ఫలితంగా అనేక కీలక అంశాలలో సానుకూల ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. మరోసారి డా. కడారు సురేందర్ రెడ్డి గారు చైర్మన్‌గా ఎన్నిక కావడం వల్ల అధ్యాపక వర్గానికి మరింత బలమైన, విశ్వసనీయమైన మరియు ప్రభావవంతమైన నాయకత్వం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యారంగంపై ఆయనకు ఉన్న విస్తృత అనుభవం, లోతైన అవగాహన వల్ల కాలేజియేట్ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా జె.ఎ.సి. సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా టి.జి.సి.జి.టి.ఎ. శాతవాహన విశ్వవిద్యాలయ కోఆర్డినేటర్ డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి, కరీంనగర్ జిల్లా బాధ్యులు డా. జి. శ్రీనివాస్, డా. ఎ. శ్రీనివాస్, ఎం. సత్యప్రకాష్, ఎం.శ్రీనివాసరెడ్డి, శుకూర్, టి. మహేష్, జి. పురుషోత్తం, రాజయ్య, శ్రీనివాస్ తదితరులు నూతనంగా ఎన్నికైన కాలేజియేట్ ఎడ్యుకేషన్ జె.ఎ.సి. నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపారు.

# దొంగతనం కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్, రిమాండ్





- **30 తులాల వెండి ఆభరణాలు రికవరీ**
- **వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ ;**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ ఫిబ్రవరి 10, ( చట్టం బ్యూరో ) :**
నిందుతుల వివరాలు.
ఎూ-1 కంచు శివ శంకర్, తండ్రి కృష్ణ, వయసు 20 సంవత్సరాలు, వృత్తి: మొబైల్ రిపేర్ షాప్‌లో పని,ముస్త్యాల గ్రామం, చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లా.
ఎూ-2 సామల్ల బాలకిషన్, తండ్రి దేవయ్య, వయసు 30 సంవత్సరాలు, వృత్తి: టీ స్టాల్ నిర్వహణ, సంజీవయ్య నగర్, సిరిసిల్ల, ప్రస్తుతం వేములవాడ సుబాష్‌నగర్.
ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామానికి చెందిన కొంకటి తిరుపతి ఇంట్లో తేదీ 07.02.2026 తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి వెండి పూజా వస్తువులను దొంగిలించగా కొంకటి తిరుపతి బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎస్.ఐ రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలంలో సాక్ష్యాల ఆధారంగా నిందుతులు సిద్దిపేట జిల్లా,చేర్యాల మండలం,ముస్త్యాల గ్రామానికి చెందిన కంచు శివ శంకర్ మరియు సంజీవయ్య నగర్, సిరిసిల్ల, ప్రస్తుతం వేములవాడ సుబాష్‌నగర్ చెందిన సామల్ల బాలకిషన్ గా గుర్తించడం జరిగిందని, వీరిని పట్టుకువడానికి బోయినపల్లి ఎస్.ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టగా సాంకేతికత ఆధారంగా నిందుతులను ఈరోజు కోదురుపాక చౌరస్తా వద్ద బస్సు కోసం వేచి ఉండగా అదుపులోకి తీసుకొని వారి వద్ద 30 తులాల వెండి ఆభరణాలు, స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడాం జరిగిందన్నారు.
త్వరితగతిన కేసు చేధించిన ఎస్.ఐ రమాకాంత్, ఫ్రింగర్ ప్రింట్ ఎస్.ఐ క్రాంతి, సిబ్బంది కోటి, లక్ష్మీనారాయణ, సుధాకర్, వెంకటేష్ లను వేములవాడ రూరల్ సి.ఐ ప్రత్యేకంగా అభినందించారు.
ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,గ్రామాలలో ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# కల్లు గీతా కార్మికుల పెండింగ్ ఎక్స్ గ్రేషియాలు వెంటనే చెల్లించాలి

- **గీతా కార్మికుల పెన్షన్ లు 4 వేలకు పెంచాలి**
- **గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ అభివృద్ధి కమిటీ డిమాండ్**





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ఫిబ్రవరి 10 , (చట్టం బ్యూరో) :** రాష్ట్రంలో కల్లుగీతా కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియాలను వెంటనే చెల్లించాలని గీతా కార్మికుల పెన్షన్ లను 4 వేలకు పెంచాలని జగిత్యాల జిల్లా కొండగట్టులోని గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధానం సత్రం గౌరవ అధ్యక్షులు గంధమల్ల రాములు గౌడ్, ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ లు అభివృద్ధి కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఏటా దాదాపు 600 మంది కల్లు గీతా కార్మికులు తాటి చెట్లపై నుండి జారి పడుతున్నారని అందులో 200 మంది వరకు మృత్యువాత పడుతున్నారని ఎంతో మంది అవయవాలు కోల్పోయి వికలాంగులుగా మంచానికే పరిమితం అవుతున్నారని తెలిపారు. తాటిచెట్లపై నుండి జారిపడి మరణించిన గీతా కార్మికులకు ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియాలు చాలా పెండింగ్ లో ఉన్నాయని వెంటనే ప్రభుత్వం పెండింగ్ ఎక్స్ గ్రేషియాలు చెల్లించాలని తెలిపారు. తాటి చెట్లపై నుండి జారిపడి చెట్లు ఎక్కలేని పరిస్థితిలో ఉన్న వారికి ప్రత్యేక ప్యాకేజీ సహాయం అందజేయాలని 50 సంవత్సరాలు దాటిన గీతా కార్మికులకు 4 వేల పెన్షన్ అందజేయాలని హాస్పిటల్ లో ఉచిత వైద్యం అందజేసే విధంగా ప్రభుత్వ హెల్త్ కార్డ్ లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం గీతా కార్మికుల సంక్షేమం కోసం ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తాటి చెట్లపై నుండి జారిపడి మరణించిన వారికి మరియు అబ్కారి శాఖ ద్వారా ఐడి కార్డు ఉన్న ప్రతి ఒక్క గీతా కార్మికుడు ఏ రకంగా మరణించిన వారికి తక్షణ సహాయం కింద లక్షరూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన రెవెన్యూ డివిజనల్ అధికారిని క్రిష్ణవేణి





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10,(చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం లో ఈనెల 14 నుండి మార్చి 01 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆర్డీవో కృష్ణవేణి అన్నారు,మంగళవారం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణ, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, సానిటేషన్, త్రాగునీరు, రవాణా సదుపాయం, విద్యుత్ అలంకరణ, వైద్య సదుపాయం, శాంతి భద్రతల రక్షణ, తదితర అంశాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మహాశివరాత్రి కార్యక్రమాలు ముగిసే వరకు పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాలని, శానిటేషన్ విభాగంలో (8) సెక్టార్లుగా విభజించి షిఫ్ట్ ల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, మూడు వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి నిత్యం భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని, త్రాగునీరు, విద్యుత్ ఆటంకాలు లేకుండా నిరంతరం అందించాలని, ఎక్సైజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మత్స్యశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాల శాఖ, ఎండోమెంట్, ఫైర్, తదితర విభాగాలు వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలని సూచించారు, భక్తుల రద్దీకి అనుగుణంగా సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారిని స్వరూప, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, తహసిల్దార్ విజయ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరబాబు, వైద్యాధికారిని విరాజిత, ఎక్సైజ్ ఎస్సై మౌనిక, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, తదితర అన్ని విభాగాల సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ...

- ముస్లింల మద్దతుతోనే ఇన్నాళ్లుగా గెలుస్తుంది.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్...





**పెగడపెల్లి, ఫిబ్రవరి 10 ( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం,మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని ముస్లింల హస్తం లేకుండా హస్తం పార్టీ ఎప్పుడు గెలువలేదని కాంగ్రెస్ అగ్ర నాయకులు చేసిన వ్యాఖ్యలు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డియే నన్ను రేవంతుద్దీన్ అని పిలిస్తే సంతోషం అని చేసిన వ్యాఖ్యలు మరియు ఈ రాష్ట్రములో ఎవరు ముఖ్యమంత్రులైన మాముందు మోకరిల్లాల్సిందేనని అక్బరుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ఒవైసీ ఎవరికి దేవుడో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి 12 ఏళ్ల పాలనలో 12 లక్షల కోట్ల నిధులు తెలంగాణకు కేటాయిస్తే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రి అసత్యాలు ప్రచారం చేస్తూ బిజెపి గెలిస్తే మోడీ వచ్చి మోరి తీస్తాడా అని వ్యాఖ్యానించడం సిగ్గు చేయడానికి అన్నారు. హామీలు అమలు చేయని మోడీకి ఎందుకు ఓటేయ్యాలని ప్రశ్నించే ముందు 2023 లో జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఎన్ని గ్యారంటీలు అమలు చేశారో ఆత్మ విమర్శ చేసుకుని మాట్లాడాలని అన్నారు. రాష్ట్ర ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన నిధులు 42 శాతం మాత్రమే తిరిగి వస్తున్నాయని మాట్లాడిన ముఖ్యమంత్రి తెలంగాణలోని బడ్జెట్లో 80% ఆదాయం ఒక హైదరాబాద్ మహానగరం నుండి వస్తుందని అదిలాబాదు లాంటి వెనుకబడిన జిల్లాల నుండి ఆదాయం లేకుంటే అభివృద్ధికి నిధులు ఇవ్వకూడదా అని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జాతీయ రహదారుల నిర్మాణం విమానాశ్రయాల నిర్మాణం రైల్వే లైన్ల నిర్మాణం రక్షణ రంగం లాంటివి కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో ఉన్న రంగాలకు కేటాయిస్తుందని తెలిసికూడా ముఖ్యమంత్రి హోదాలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరికాదని అన్నారు. 2014 నుండి 2022 వరకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకు బిఆర్ఎస్ మద్దతు ఇచ్చి సహకరించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని కెసిఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చి ఎమ్మెల్యేలు బిఆర్ ఎస్ పార్టీలో చేరి రేవంత్ రెడ్డి మీద ఉన్న ఓటుకు నోటు కేసును నీరు గార్చారని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరి కెసిఆర్ మీద ఉన్న ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఇది బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య కుదిరిన పరస్పర ఒప్పందమని దీనికి ఎంఐఎం మధ్యవర్తిగా వ్యవహారిస్తుందని ఏద్దేవాచేశారు. కేంద్రం ఇచ్చే నిధులలో రాష్ట్రాల మధ్య ఆర్థిక అసమానతల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి కొడంగల్ నియోజకవర్గానికి కేటాయించిన నిధులు తెలంగాణలోని 118 నియోజకవర్గాలకు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.గత ప్రభుత్వం నిధులన్నీ సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ కు తరలిస్తే రేవంత్ రెడ్డి కొడంగల్ కు తరలిస్తున్నారని కాంగ్రెస్ బిఆరెస్ పార్టీలు రెండు ఒక్కతాను ముక్కలేనని ఎద్దేవాచేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు పల్లె మోహన్ రెడ్డి తోడేటి గట్టయ్య దళిత మోర్చా మండల అధ్యక్షుడు తడగొండ శ్రీనివాస్ కదారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి ఆప్తుడు, మానవతావాది తుంబూరి

### తుంబూరి దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్





**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 10 :** గొప్ప మానవతావాది, అందరి ఆప్తుడు, ఎవరికి ఎలాంటి సహకారం కావాలన్నా వెంటనే స్పందించి మా అందరికీ వెన్నంటి ఉండే మహా వ్యక్తి తుంబూరి దయాకర్ రెడ్డి అని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.ఇల్లందు మున్సిపాలిటీ 11 12 13 వార్డుల ఎన్నికల ప్రచార నిర్వహణ బాధ్యతలు తీసుకున్న మల్లి బాబు యాదవ్, దనియా కుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, గింజల నర్సిరెడ్డి, తోటకూరి శివయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న రాష్ట్ర మంత్రివర్యులు కావడం వలన, రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉండడం వలన ప్రతిసారి ప్రతి పనికి అందుబాటులో ఉండడం కష్టం. కానీ వారు అందుబాటులో లేనప్పటికీ తుంబూరి ఎప్పుడైనా ఏ క్షణమైనా ఉమ్మడి ఖమ్మం జిల్లానుండి ఎవరు ఎలాంటి సమస్య కోసం, పనికి ఫోన్ చేసినా వెంటనే స్పందించి అప్పటికప్పుడు సమస్యను పరిష్కారం చేయడం చాలా గొప్ప విషయమని, అలాంటి మానవతా దృక్పథం కలిగిన వ్యక్తి జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, వారు కలకాలం చల్లగా ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మల్లి బాబు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య, 11 వార్డు అభ్యర్థులు మొగిలి లక్ష్మి,13వ వార్డు అభ్యర్థి మడుగు సాయి సుధ, నల్లమోతు లక్ష్మయ్య దమ్మాలపాటి సత్యం, రాం రెడ్డి జగన్నాధ రెడ్డి నల్లమోతు వెంకటనరసయ్య, గుగులోతు రవి బండి ఉపేందర్, గుండ్ల మన్మధరావు, ఆ లోతు శివ గుగులోతు చింటూ, బానోతు అశోక్ రాజు, పాటిబండ్ల ప్రసాద్, పెద్దినేని హరినాథ్ బాబు, బంటు ఐలయ్య యాదవ్, గుండెపాక కిరణ్ ఇసుకపల్లి శ్రీనివాస్, ఆముదాల శ్రీనివాస్ బంటు రామ్మూర్తి, కోపెల్లి రవి ఎర్రం కుమార్ రేసు అంజయ్య, బండారు నాగేశ్వరరావు రాగ వరపు రాకేష్, అక్బర్, బాల ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

--------

# ఈ 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### బి హెచ్ రాయుడు జిల్లా అధ్యక్షులు ఏ పి రైతు సంఘం




**నార్పల ఫిబ్రవరి 10, (చట్టం) న్యూస్ :** అమెరికా యూరఫ్ తో భారత ప్రభుత్వం దుర్చుకున్న ఫ్రీ ట్రేడ్ ఒప్పందం రద్దు చేయాలని ఏకపక్ష ట్రేడ్ అగ్రిమెంట్ కు నిరసనగా ఫిబ్రవరి 12. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని నార్పల మండలం కెసేపల్లి గ్రామంలో , గోడ పత్రికలు విడుదల చేశారు ఏ పి రైతు సంఘం జిల్లాఅధ్యక్షులు బి హెచ్ రాయుడు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆమె రికా నుండి మొక్కజొన్న పత్తి సోయాబీన్ తదితర పంటలు పాలు పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయి,అమెరికాలో వ్యవసాయ అన్న ప్రభుత్వం ఎబ్సిడీ ఇస్తోంది,మన దేశంలో మన వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తోంది మన దేశంలో మన వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3శాతం సబ్సిడీ ఇస్తోంది. మన రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే. దారిలేకదివాళా తీస్తాడు,జనాభా ఆధారపడి ఉన్న మన వ్యవసాయ రంగం చతికిల పడుతుంది కోట్ల మంది పొడి రైతులు దివాలా తీస్తారు,మన దేశంలోకి వచ్చే వస్తువులపై ఎలాంటి పన్నులు ఉండవు,మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల పైన 18 శాతం పన్నులు అమెరికా విధిస్తుంది,మన ఎగుమతులు నిలిచిపోతాయి. మన దేశంలోకి దిగుమతులు ఇబ్బడి ముబ్బడిగా వస్తాయి,కేంద్రం ప్రభుత్వం దీర్ఘ పోరాటం సందర్భంగా రైతు సంఘాలకు ఇచ్చిన హామీలు అమలు పరచా కుండా రైతాంగాన్ని మరొకసారి మోసగించింది,ఈ విధానా లకు నిరసనగా గ్రామ గ్రామాన ఫిబ్రవరి 12 లేబర్ కోర్టు రద్దు చేయాలని కార్మికవర్గం నిర్వహించే దే శవ్యాప్త సమ్మెకు మద్దతుగా ప్రదర్శనలు ధర్నాలు నిర్వహించాలని అఖిల భారత కిసాన్ సభ(ఎస్ కె యం) అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి అందువలన కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాలుగొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సంజీవరెడ్డి రైతు సంఘంమండల కార్యదర్శి ఎర్ర నాగప్ప రైతు సంఘం నాయకులు ప్రభాకర్ రామాంజి నేయులు నాగన్న పాల్గొన్నారు,

# తడగొండ లో గ్రామీణ వ్యవసాయ సదస్సు




**బోయిన్ పల్లి మండలం / ఫిబ్రవరి 10, ( చట్టం న్యూస్ ) :** బోయినపల్లి మండల కేంద్రంలోని తడగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక అంశంపై సదస్సు నిర్వహించారు. జగిత్యాలకు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ ఫైనలియర్ విద్యార్థులు డి.చందన కె.శ్రీజ ఎం.శ్రీజ వి.శ్రీరూప వి.అక్షిత శిక్షణలో భాగంగా కరీంనగర్ ౨=ఎఖ ఆధ్వర్యంలో పలు అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. గ్రామ సమస్యల గుర్తింపు, పరిష్కారంపై చర్చించారు. వ్యవసాయానికి సంబంధించి సామాజిక వనరుల మ్యాప్, టైమ్ లైన్పై చార్ట్, బార్ చార్ట్, చపాతి పటం గీసి వాటి గురించి వివరించారు. గ్రామ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్ కార్యదర్శి సుమలత వార్డు మెంబర్లు రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ బోరును పరిరక్షించండి.,

**నార్పల ఫిబ్రవరి,10,(చట్టం) న్యూస్ :** నార్పల మండలం జంగంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ బోరును పరిరక్షించాలని సిపిఐ నాయకులు ఎంపీడీవో మమతదేవికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గంగాదర్ మాట్లాడుతు మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 44 లో పంచాయతీ బోరు ఉందని, 15 అడుగుల దగ్గరలో ఒక వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా బోరు వేయడం జరిగిందన్నారు. ఆ బోర్ వల్ల పంచాయతీ బోరు నీరు లేకపోవడం వల్ల ఆ గ్రామ ప్రజలు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోరారు. పంట అయిపోతూనే బంద్ చేస్తారని రెవెన్యూ పంచాయతీ అధికారులకు చెప్పిన వ్యక్తి ఇప్పటికీ సంవత్సరం పైన గడుస్తున్నా కూడా అక్రమంగా వేసిన బోరును తొలగించడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు చాపల రామంజి, సాకే సుధాకర, రైతు సంఘం మండల కార్యదర్శి, లలితమ్మ, సూరి, నారాయణప్ప, సీనా, లింగారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, పాల్గొన్నారు,




# చిన్నారి జిగ్నేష్ సాయికుమార్ ను ఆశీర్వదించిన తహసీల్దార్ ప్రసాద్



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఫిబ్రవరి 10 చట్టం ప్రతినిధి :** ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చెందిన కటారి నవీన్ కుమార్- నాగ వసుధ దంపతుల కుమారుడు జిగ్నేష్ సాయికుమార్ అన్నప్రాసన వేడుకలను తోటపల్లి లోని శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ తల్లి ఆలయంలో మంగళవారం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ పి ఎన్ వి ప్రసాద్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అష్ట ఐశ్వర్య ఆరోగ్య భాగ్యాలతో వర్ధిల్లాలి అని దీవించారు. కార్యక్రమంలో అధికారులు, టిడిపి, వైఎస్ఆర్ సిపి నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సామినేని నాగమణికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు.



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 10 :** మేడిపల్లి గ్రామం నందు ముదిగొండ మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు,బిక్కసాని జస్వంత్,మాజీ సర్పంచ్ మెంటం.రామారావు,చెరుకూరి ప్రదీప్,యూత్ అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్,మండల అధ్యక్షుడు పోట్ల ప్రసాద్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం ఘన విజయం






**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 10 :** ఖమ్మం నగరంలో విజయ ఏజెన్సీస్ (విజయ్ ఏజెన్సీ స్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి డా. విజేత వేల్పుల , జిల్లా సంక్షేమాధికారిణి, ఖమ్మం జిల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. విజేత మాట్లాడుతూ కంప్యూటర్ నైపుణ్యాలు నేర్చుకోవడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు అవార్డులు అందజేశారు. కార్యక్రమ నిర్వాహకురాలు విజయ నూతి (విజయ ఏజెన్సీ స్) మాట్లాడుతూ పేద మరియు అవసరమైన విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఇప్పటికే 5 బ్యాచెస్ ముగించుకునము..పేద మరియు అర్హత గల విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

# ప్రారంభమైన హిల్ స్కూల్ అడ్మిషన్స్



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఫిబ్రవరి 10 చట్టం ప్రతినిది. :** ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో గల హిల్ స్కూల్ నందు 2026- 2027 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను ప్రారంభించారు .పూర్తిగా రెసిడెన్షియల్ ,సిబిఎస్ఈ గుర్తింపు కలిగిన విద్యాసంస్థ. అనాథ మరియు ఆర్థికంగా వెనకబడిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే సంస్థగా గుర్తింపు పొందినది. ఈ స్కూలు నందు ఒకటి నుండి మూడు తరగతుల వరకు అర్హత కలిగిన పిల్లలకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని యాజమాన్యం తెలియజేశారు. అలాగే నాలుగు నుండి తొమ్మిది తరగతుల వరకు పరిమిత సంఖ్యలో సీట్లు ఉన్నాయని, మరియు పదకొండవ తరగతిలో ఎంపీసీ బైపీసీ మరియు ఎంఈఏ గ్రూపులలో ప్రవేశాలు కలవని ఈ ప్రవేశాలు ప్రవేశ పరీక్షల ద్వారా జరుగుతాయని ఈ హిల్ స్కూల్ ప్రవేశాలలోవిద్యార్థులకు ప్రాధాన్యత ఎలాఉంటుందంటే తల్లిదండ్రులు లేని పిల్లలు, తల్లి లేక తండ్రి ఎవరో ఒకరు లేని పిల్లలు, నిర్లక్ష్యం ఎదుర్కొంటున్న పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలియజేశారు .స్కూల్ 2026 మరియు 27వ విద్యాసంవత్సరానికి దరఖాస్తులు చేసుకొనటానికి చివరి తేదీ ఫిబ్రవరి 28- 2026 వరకు మాత్రమే అని అర్హులైన అభ్యర్థులు www.healschool.org వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవద్దని హీల్ స్కూల్ యాజమాన్యం తెలియజేశారు మరిన్ని వివరాల కోసం 91 00024438 మరియు 9100024435 నెంబర్లను సంప్రదించగలరని తెలియజేశారు.

# ఎన్నికలంటే.... డబ్బున్నోళ్ల దందా !

ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థులదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు. ఇప్పుడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పొట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లళెం పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు. పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ.1500 నుంచి రూ.3 వేలు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకల య్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మా÷-తరం ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతు న్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు చైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో చైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు. అయితే ఇన్నీ చేసిన చివరికి పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయా..? తానే పార్టీ అభ్యర్థిని అవుతానా అనే టెన్షన్‌లో ఆశావహులు ఉన్నారు. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎత్తులు, పైఎత్తులు పూర్తయ్యాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారాఓ చూడాలి. గత సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓటేయలేదని నిలదీసారు. తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని నడిబజారులు పసుపుబియ్యంతో తిరిగారు. ఈ ఎన్నికల్లో అలాంటి విచిత్రాలు ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో. ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

# తప్పుడు గణాంకాలతో హైప్ క్రియేషన్

**గణాంకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే యత్నం**

**వాస్తవ పనితీరు మాత్రం ఆశించిన స్థాయిలో లేదు**

**ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరును ఎండగట్టిన జగన్**



**అమరావతి,ఫిబ్రవరి10** : హైప్ ఎక్కువ.. పనితీరు తక్కువ అంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వానికి హైప్ తప్ప పనితీరు లేదని ఆరోపిస్తూ, ఆర్థిక గణాంకాల పేరిట ప్రజలను మభ్యపెడుతున్నారని ఎక్స్ వేదికగా గణాంకాలు బయటపెట్టారు.. చంద్రబాబు విజన్ గురించి పెద్దగా ప్రచారం చేస్తున్నప్పటికీ, వాస్తవ పనితీరు మాత్రం ఆశించిన స్థాయిలో లేదని జగన్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మందగమనంలో ఉందని చెబుతూ, కృత్రిమ గణాంకాలతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న భ్రమను ప్రభుత్వం సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.75 శాతంగా, జాతీయ వృద్ధి 9.8 శాతంగా ఉందని ప్రకటించిందని జగన్ గుర్తు చేశారు. అలాగే 2025-26లో రాష్ట్ర వృద్ధి 10.75 శాతం, జాతీయ వృద్ధి 8 శాతం మాత్రమేనని అంచనా వేస్తోందని తెలిపారు. 2023-24, 2024-25 రెండేళ్ల కాలానికి కలిపి రాష్ట్ర జిఎస్‌డి సిఏడిఆర్ 11.09 శాతమని ప్రభుత్వం చెబుతోందని, దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందన్న ప్రచారం జరుగుతోందని అన్నారు. అయితే ఈ గణాంకాలు ఏ స్వతంత్ర సంస్థ విడుదల చేసినవి కావని, పూర్తిగా చంద్రబాబు కార్యాలయం తయారు చేసినవేనని జగన్ ఆరోపించారు. నిజంగా రాష్ట్ర ఆర్థిక వృద్ధి అంతగా ఉంటే, అదే స్థాయిలో ప్రభుత్వ ఆదాయాలు కూడా పెరగాలని స్పష్టం చేశారు.

అంఉ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో రాష్ట్ర పన్ను ఆదాయాల వృద్ధి అంఉఖీ కేవలం 1.97 శాతం మాత్రమేనని జగన్ తెలిపారు. 11.09 శాతం ఉ÷ూఆఖ వృద్ధి చూపుతూ, పన్ను ఆదాయాలు కేవలం 1.97 శాతం మాత్రమే పెరగడం ఆర్థిక నిపుణులను ఆశ్చర్యానికి గురిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఇది కృత్రిమ గణాంకాల వల్లే సాధ్యమని విమర్శించారు జగన్.. ఈ ఆర్థిక సంవత్సరపు తొలి 9 నెలల గణాంకాలను అంఉ 23 రాష్ట్రాలకు విడుదల చేయగా, పన్ను ఆదాయాల వృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ 22వ స్థానంలో నిలిచిందని చెప్పారు. అంటే కింద నుంచి రెండో స్థానంలో ఉందని వివరించారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయాలు 9.64 శాతం పెరిగితే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 1.97 శాతం మాత్రమే పెరిగాయని పేర్కొన్నారు. అయితే, ఇలాంటి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ఆర్థిక పనితీరు కేంద్రాన్ని మించిందని ప్రభుత్వం చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని వైఎస్ జగన్ విమర్శించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్న అంశాలు ప్రభుత్వ అప్పులు, అవినీతి, రాజకీయ కక్ష సాధింపు, తప్పుడు ప్రచారం మాత్రమేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వండి

**కమ్యూనిటీ ఫార్మింగ్‌కు నిధులు విడుదల చేయాలి**

**కేంద్రమంత్రి శివరాజ్ సింగ్‌కు సిఎం చంద్రబాబు వినతి**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్‌ను విస్తరించడానికి నిధులు విడుదల చేయాలని కోరారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించడం వల్ల అందించే ప్రోత్సాహకాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.216 కోట్లు ఇవ్వాలని కోరారు. 2024-25లో సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ సాగును ప్రోత్సహిస్తున్నామని.. ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులు 8 లక్షల హెక్టార్లలో సేంద్రియ సాగుకు మొగ్గు చూపుతూ సమ్మతి తెలిపారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్ల మేర సాయం చేయాలని కోరారు. కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు అధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని, అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా 10 శాతం ఉందని గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఏపీ హార్టికల్చర్ హబ్‌గా మారుతోందని ఈ సందర్భంగా కేంద్రమంత్రి అన్నారు. రాష్ట్రంలో జీడిపప్పు, కాఫీ, కోకో, కొబ్బరి ఎక్కువగా పండుతోందని, రైతులకు మద్దతు ధర దక్కేలా చూస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఏపీ పాత్ర కీలకమన్నారు. ఏపీ వ్యవసాయాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందు కోసం కేంద్రం ప్రత్యేక బృందాన్ని నియమించిందని చెప్పారు. కేంద్ర పథకాలు, సాంకేతికత విషయంలో ఏపీకి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మత్స్యరంగం, పశుపోషణ అభివృద్ధికి సాయం చేస్తున్నట్టు చెప్పారు. సేంద్రియ సాగు, పామాయిల్ ఉత్పత్తిలో ఏపీ బాగా పనిచేస్తోందన్నారు. సేంద్రియ సాగు విస్తరణకు అన్ని విధాలుగా సాయం చేస్తామని తెలిపారు.

-------------

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

- **నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే...**
- **సొమ్ములు మావి... గొప్పలు మీవా.?**
- **ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు**
- **అది తెలంగాణ ప్రజల సొమ్ము**
- **తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...**
- **కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే.**
- **వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం**



**హైదరాబాద్,ఫిబ్రవరి10 :** కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. 2018-19 నుంచి 2022-23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు.పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారిందని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు. డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024-25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ' అని మంత్రి వివరించారు. జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్యం÷-ర దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రిగారు స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది. జాతీయ రహదారుల నిర్మాణాలను కూడా రాష్ట్రానికి విడుదల చేసే నిధుల ఖాతాలలో వేస్తున్న ఈ నాయకులు, వాటిని నిర్మించి మళ్లీ ప్రజల నుండే టోల్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్న విషయాన్ని మరిచారా అని మంత్రి ప్రశ్నించారు.

ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ యూనియన్ బ్జడెట్ లో చేర్చాల్సిందిగా చేసిన ప్రతిపాదనలలో ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తెలంగాణను రాజకీయంగా శిక్షించే బ్జడెట్‌లు ఇక మానుకోని, ఫెడరలిజాన్ని గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా ఇవ్వాలని, లేకపోతే వికసిత్ భారత్ ఒక నినాదంగానే మిగిలిపోతుందని, నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.

# నేటినుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

విజయవాడ,ఫిబ్రవరి10 : దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్ష బుధవారం నుచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించి మాక్ టెస్టులను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డైరెక్ట్ లింక్ ద్వారా ఉచిత మాక్ టెస్ట్‌లు రాయవచ్చు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి పాస్‌వర్డ్ లేకుండా ఈ ఉచిత మాక్ టెస్టును ఉపయోగించుకోవచ్చు. 11, 12 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అడ్మిట్ కార్డులను సైతం ఇప్పటికే బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. కాగా భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశ వ్యాప్తంగా గల అన్ని రైల్వే జోన్లలో మొత్తం 368 పోస్టులతో సెక్షన్ కంట్రోలర్ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టింది. డిగ్రీతో ఈ నియామకాలను భర్తీ చేయనుంది. రామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ 2026) పరీక్షకు సంబంధించి దరఖాస్తుల సవరణకు ఫిబ్రవరి 11 వరకు అవకాశం ఇచ్చింది. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు రేపటితో గడువు ముగియనుంది. ఇక సీయూఈటీ యూజీ ప్రవేశ పరీక్ష మే 11 నుంచి 31 మధ్య ఆన్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనుంది. ఈ పరీక్ష ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో 2026-27 విద్యాసంవత్సరానికి పలు యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 13 భాషల్లో 37 సబ్జెక్టులకు ఈ పరీక్ష జరగనుంది.

# ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూళ్లకు సెలవులు

**రండ్రోజుల సెలవులకు తోడు కలసి వచ్చిన శని,ఆదివారాలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి10** : రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థులకు వరుస సెలవులు వచ్చాయి. ఎందుకంటే ఈ వారంలో వరుసగా నాలుగు రోజుల పాటు స్కూల్‌లకు సెలవులు ఉండే అవకాశం ఉంది. ఈ సెలవులు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా కేవలం కొన్ని జిల్లాలో మాత్రమే ఉండనున్నాయి. ఎందుకంటే రాష్ట్రంలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోజు ఎన్నికల ప్రక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు రాష్ట్రంలో ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూల్‌లకు సెలవులు ప్రకటించారు. దీంతో ఈసీ అధికారులు ఫిబ్రవరి 11న ఆయా ప్రాంతాల్లోని స్కూళ్లకు సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన ఒక రోజు తర్వాత రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ అనేది పోలింగ్ జరిగిన ప్రాంతాల పరిధిలోని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్‌లో నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ నిర్వహించే స్కూల్‌లకు ఆరోజు అధికారులు సెలవులు ప్రకటించనున్నారు. ఈ ప్రక్రియ ముగిసిన మరుసటి రోజు అంటే ఫిబ్రవరి 14న రెండో శనివారం, ఫిబ్రవరి 15న ఆదివారం ఎలాగో హాలీడే కావడంతో వరుసగా రెండ్రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్‌లకు సెలవులు ఉండనున్నాయి. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈ వారంలో నాలుగు రోజులు పాటు సెలవులు దొరకనున్నాయి.

# వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 :** వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసిన అభియోగాలను సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుందని.. దానికి గల కారణాలు చెప్పలేదంటూ వాన్‌పిక్ యాజమాన్యం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో వాన్‌పిక్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిపై విచారణకు నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్


**తిరుపతి మీదుగా వెళ్లేలా ప్లాన్ చేయండి**

**కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు చంద్రబాబు వినతి**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ):బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా అశ్వినీ వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఏపీని టచ్ చేస్తూ వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల పూర్తి, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం కోరారు. తాడిపత్రి నుంచి ముంబయి జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలన్నారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఉత్తర- దక్షిణ భారత్‌లను కలిపేలా ఇటార్సీ- విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్ పూర్- చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సహా ఆదివాసీ ప్రాంతాలను కనెక్టు చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని కోరారు. విశాఖ-విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. హైదరాబాద్- శ్రీశైలం- మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని, తిరుపతి మీదుగా విజయవాడ-బెంగుళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. వివిధ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతో పాటు రైలు బోగీ నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## మనో విమర్శ



ఆలోచనలు అదుపుతప్పితే
ఆత్మ పరిశీలన చేసుకో
అవరోధాలు ఆక్షేపణలు
కలుగకుండా చూసుకో!

మిక్కిలి జ్ఞానం మనసుకు
అవాంతరాలు సృష్టిస్తే
ఆవేశాలకు గురికాకుండా
ఆగి సద్వి విమర్శ చేసుకో!

మనసనేది ఆలోచనల పొది
మితిమీరి యోచిస్తే తరుగు నిధి
అర్థం పరమార్థం సూచించి
అక్కరకు ఉపయెగించు అది!

కోరికలు కొండై కూచున్న
అవసరమనేదే ఆలోచియ్యి
అతి ఎప్పుడు ప్రమాదసూచికే
అదుపు తప్పేతే అదోగతే!

నీతి నిజాయతీ నీలోఉంటే
ప్రతిది సద్వినియోగమే


జ్ఞానం లోపిస్తే చేసేదంతా
నలుగురిలో అభాసుపాలే!

మనో విమర్శతో మనసుని
పటిష్టపరిస్తే సర్వం లాభమే
సకలం సంతోష మార్గమే
సర్వం మనసులో ఆధీనమే!

డా:ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999

## మార్పు ఎక్కడ నుండి రావాలి



..............................
మార్పన్నది ప్రకృతి సహజం
బాల్యం, యవ్వనం, కౌమార్యం, వృద్ధాప్యం మార్పులే
మంచిని స్వీకరించి చెడును వదలాలి
అసలు మార్పు నీతోనే మొదలవ్వాలన్నారు రమణ మహర్షి
నీ వెవ్వరని తెలుసుకు తరువాత ఇతరులగురించి చర్చించు
స్వార్ధం, అసూయలు వినాశనానికి కారణమని చెప్పడం కాదు
నీవు ఎంతవరకు స్వచ్ఛత ,అనురాగ ఆప్యాయతలను చూపుతున్నావని ప్రశ్నించుకో
ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూడక
నీవే మూఢనమ్మకాలకు అసాంఘిక సంఘటనలను ఎదురించు
మంచి మార్పుకై పోరాటంలో
అవరోధాలు ఎదురైనా భయపడకు
అందుకే మార్పన్నది మనలోంచే రావాలి
అది సమాజాహితం కావాలి.......!!
...........................

కవి మిత్ర సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
(పుష్యమి)

చట్టం సాహితీ లోకం 95814 19999

## మొదలెట్టండి ఇక వింటున్నాంగా !



నమ్మరు గానీ ఈ మధ్య దూరదర్శన్
చూడ్డం బాగా తగ్గించా!
ఎందుకని అడగరేం! చెప్పుకుంటే
తలవంపులు!
ఏ ఛానల్ తిప్పినా ఏముంది ప్రవచన,
ప్రచార ఘోష!
అరే,అందరూ వినిపించే వాళ్ళే,మనమే
వెర్రి నాగన్నలం!
కాస్తో కూస్తో బుర్రలో గుజ్జు వున్న వాళ్ళూ
వీక్షకుల్లో లేక పోలేదు!

అహ! అలాకాదు వారే దిగి వచ్చినట్లు
సర్వం తెలిసినట్లు!
ఓ ఊక దంపుడు ఉపన్యాసం!
చెవికింద రొద,మెదడు దిమ్మెక్కడం!
వాస్తు అని ఒకరు,జ్యోతిషం వేరొకరు!
ఇంట్లో అది ఇటూ,ఇది అటూ వుండరాదని
ఫర్మానాలు!

అందుకే పెద్దలు ఎప్పుడో చెప్పారు
వెర్రికి మందు లేదని!
వినే వాళ్ళు చెప్పే వాడికి లోకువే!యధా
శ్రోతా తథా వక్తా!
పనిలో పనిగా చేతి తైలమూ వదలిస్తున్నారు
కొందరు ఘనా పాఠీలు!
మరో రకం మంత్రగాళ్ల
యంత్రాలు,హోమాలు
తంత్రాలు!
తెలియదు రాత మారుస్తారో, నూతిలోకి
తోస్తారో!

ఫలితం రాకుంటే నగదు వాపస్ గ్యారంటీ
వాగ్దానాలు!
పేటియం,గూగుల్ పే,కొరియర్ సర్వీస్
నగదు బట్వాడా సదుపాయం!
మీరే చెప్పండి దీన్ని ప్రచార ఆర్భాటం కాక
ఏమనాలి?
అందుకే ఈ గోల వినీ వినీ విసుగెత్తి ఛానల్
నుండి జంప్!
మహాజనులారా! వింటే వినండి,గుడ్డిగా
నమ్మి నట్టెట్లో మునక్కండి! తస్మాత్ జాగ్రత్త!

రచన:
బాచిరాజు సత్యనారాయణ రావు,
(బా. స.రా)
విజయవాడ.

చట్టం సాహితీ లోకం 95814 19999


## కురిసే వెన్నెల చల్లదనాలు



నీకై నీవు వెన్నెలలో తారట్లాడ లేనిది అక్షరమెలా పుడుతుంది ?
కన్నీళ్ళు నిండిన హృదయం లోంచే సంవేదనల అక్షరాల వెన్నెలలు,,,,,
వెలిసిపోయిన జీవితాలలోనే అసలు సిసలైన అనుభవాలు మేల్కొలుపు జాగృతి,,,,,
పూవుల్లో అక్షరాల్లో విహరిస్తున్నా మేథస్సు వికసించలేదంటే మూఢునివై ఉండాలి,,,,,
ఈ అపరాత్రి ఎవరూ తొక్కని కంతకభూయిష్టమైన దారిలో కళ్ళల్లోబాధ గుండెలు కొస్తుంటే ఎందాకోయ్,,,,, ఓ ఆవలి తీరం దాక,,,,,
నింగినిండా నక్షత్రాలు చంద్రుడు ప్రేమల మల్లియలు అల్లుకుపోయిన లతలు మధురమైన క్షణాలు,,,,,,
ఈ వెన్నెలను అక్షరాలలో అల్లుకుపోతుంటే జీవన సోయగాల ఉషస్సు చిందించే వెలుగులు,,,,,,
నా ఒక్కో అక్షరం ఒక్కో నక్షత్రమై వెలుగుల చమక్కులు నీకోసం ఈ కళాతృష్ణ వెన్నెల వర్షం రాత్రుళ్ళు అక్షరీకరణ,,,,,
నీ చీకట్లు ముసిరిన అంధకార బంధురం లాంటి వెన్నెల చల్లదనాలు రువ్వే చంద్రుడికి ఎన్నెన్ని వక్రగతుల కళలో ఈ చింత నీకేల ?
తొలిజాము నుండే తొలిపొద్దు వెలుగులు చిందే కొలది ఆ చంద్రుడు నక్షత్రాలు వెన్నెలలు వివర్ణమై పోతాయి,,,,,
కళ్ళు మూస్తే చీకటి కళ్ళు తెరిస్తే వెలుగుల అక్షరాలు నీ హృదయం నిండా,,,,,,!!

అపరాజిత్
సూర్యాపేట

చట్టం సాహితీ లోకం 95814 19999



## నూతన మార్పులకు నిర్ణయం!

నిన్నటి నీడల్ని నెమ్మదిగా విడిచి
రేపటి వెలుగుకు దీపం వెలిగిస్తాను!
సంకల్పాల్ని శ్వాసలుగా మలిచి,
సత్యంతో స్నేహం కుదుర్చుకుంటాను!

సమయాన్ని గౌరవించే అలవాటుతో
సమరాన్నయినా గెలిచి చూపిస్తాను!
కోపానికి తగిన విరామం ఇవ్వడంతో
కరుణకు చక్కని స్థానం కల్పిస్తాను!

శ్రమను ఒక ప్రార్థనగా భావించి
విజయాన్ని వినయంగా మోసుకొస్తాను!
విఫలాలను మెట్లుగా మలచి
మునుముందుకు నడిచి పోతాను!

ప్రకృతితో అనుబంధం పెంచుకొని
పర్యావరణాన్ని కాపాడుకుంటాను!
ఆలోచనలను సక్రమంగా ఉంచుకొని
అర్థాన్ని, ఆరోగ్యాన్ని నిలుపుకుంటాను!

సంబంధాల్ని సరిగా సవరించుకుంటూ
సద్భావనతో సదా మెలుగుతుంటాను!
సాయపడిన చేతులను గుర్తుంచుకుంటూ
సహకారసంతోషాలతో వెలుగుతుంటాను!

రచన : E.V.V.S. వర ప్రసాద్,
కవి, తెలుగు ఉపాధ్యాయుడు,
తుని ( కాకినాడ జిల్లా )
కలం పేరు : వరశ్రీ



చట్టం సాహితీ లోకం 95814 19999

## నా నిరంతర తపన

### నా కలం

నా కలం నాకు ఆయుధం కాదుఅది ధర్మానికి
అండగా నిలిచే దీపం అక్షరాల వెలుగుతో
సజ్జనుల హృదయాల్లో ఆశను వెలిగిస్తుంది
దుర్జనుల గుండెల్లో
ఆత్మపరిశీలనను రగిలిస్తుంది.

నా మాట

నా మాటే నా ఆస్తిత్వం
కఠినత కాదు---కరుణ దాని స్వభావంవైరం
వెనక్కి నెట్టుతూశత్రువులను సైతం
మిత్రులుగా మార్చే శక్తి

నా కళ్ళు

నా కళ్ళు దేవుడిచ్చిన వరం
చూపులోనే సత్యం పలికే అద్దంఅందాన్ని
మాత్రమే కాదుమనుషులలోని మంచిని
కూడాగుర్తించగల దృష్టి.

నా మనస్సు

నా మనస్సే నాకు దైవం
క్షణక్షణం ఆలోచనలతో నిండిన ఆలయం
స్వార్థం కాదు దాని ప్రార్థన
అందరికీ మేలు చేయాలనే
నిరంతర తపన

కలం, మాట, చూపు, మనస్సు---
ఇవన్నీ కలిసి
మనిషిని మహనీయుడిగా మలిచే
నిజమైన ఆయుధాలు
ప్రపంచాన్ని మంచితనంతో
మార్చగల శక్తులు

మిత్రాజి
( గుండవరం ప్రభాకర్ రావు పంతులు)
అత్వెల్లి గ్రామం మేడ్చల్.



చట్టం సాహితీ లోకం 95814 19999

## అక్షరగీతం



అక్షరగీతం రాయాలని ఉన్నది ---
మనసుల తట్టే
భావాల మ్రోగింపుని
పల్లవిగా మలచాలని ఉన్నది.

అక్షరపాట పాడాలని ఉన్నది ---
అమ్మభాష ఒడిలో
లయల్ని ఊపిరిగా చేసుకుని
హృదయాలకు హితబోధ చేయాలని ఉన్నది.

అక్షరస్వరాలు వినిపించాలని ఉన్నది ---
నిశ్శబ్దపు నాడుల్లోకి
నాదమై ప్రవహించి,
భావాల రక్తధారల్లో లయను నింపాలని ఉన్నది.

అక్షరవీణ వాయించాలని ఉన్నది ---
ప్రేమ తంతుల్ని తాకుతూ
వేదనల్ని రాగాలుగా మలచి
శ్రోతలకు శాంతి రుచి చూపించాలని ఉన్నది.

అక్షరసన్నాయి ఊదాలని ఉన్నది ---
పండుగ గాలుల్లో
తెలుగుతనం పరిమళిస్తూ
ఆనందాల పిలుపునివ్వాలని ఉన్నది.

అక్షరనృత్యం చేయాలని ఉన్నది ---
అర్థాల అడుగుల్ని
లయల చేతుల్లో పెట్టి
భావాల శిల్పంగా మలచాలని ఉన్నది.

అక్షరజాతర చేయాలని ఉన్నది ---
అ ఆ ల నుంచి
క్ష ఱ వరకు
అక్షరాల్ని అల్లరి పిల్లలుగా పరుగెత్తించాలని ఉన్నది.

అక్షరామృతం తాగించాలని ఉన్నది ---
కవిత అనే కలశంలో
తెలుగుభాష తియ్యందనాలు పోసి
అనంతానందంలో ముంచాలని ఉన్నది.

అక్షరాలే నా శ్వాస,
అక్షరాలే నా సంగీతం,
అక్షరాలే నా పూజ,
అక్షరాలే నా పరమార్థం.

నేను ---
అక్షరాలు నడిపించే
భావ యాత్రికుడిని,
సామాన్య సాధకుడిని.

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం.



## అర్భక భక్తుని బ్రోవుమయా

చట్టం సాహితీ లోకం 95814 19999

వేడెద శుభ్రభస్మ ఫణివేష్టిత శూలి కపాలి జ్వాలినిన్
వేడెద జింకతాల్పు విభు వేడిమి కన్దొర దీనరక్షకున్
వేడెద వేల్పువేల్పు భవ భీషణు రుద్రుని రాజశేఖరున్
బాడెద వెండికొండ వృషభధ్వజు గీర్తిని మల్లికార్జునా---21

ఎవ్వడు దివ్యతేజుడును నేనుగు తోలును దాల్పువేల్పు దా
నెవ్వడు కేశవార్చకుడు నెవ్వడు సృష్టికి బ్రహ్మవాది కిం
కెవ్వ డనాది మధ్యలయు డెవ్వడు నాదిగురుండు పాఱుడో
యెవ్వడు వేదశాస్త్రనుత వేలుపు వేడెద మల్లికార్జునా---22

హుంధ్వని సర్వమంగళ ముహూర్తము మించెను లేవవయ్య యా
యోంధ్వని నాదమోదమెద నూయెల లూపగ భక్తులెల్లరున్
శ్రీంధ్వని ధీంధ్వనిన్ బలికి రీశ్వర చండి మగండ దండిగా
హ్రీం ధ్వనిబీజసంపుటుల లేవర గావర మల్లికార్జునా---23

చండి మనోహరా ప్రముఖ శక్తుల పెన్నిధి తాండవశ్శివా
కుండలినీ ప్రచండ హర కోడెవయాళివజీరుడర్థముల్
వెండియు నీ ప్రభావమున వేల్పులు వెల్గుదు లిష్టకామ్యముల్
దండధరాంత భక్తహృదిధారణ తుంగుడ మల్లికార్జునా---24

జగతికి తల్లిదండ్రులగు శాంకరి శంకర దిర్గువేళలన్
గగనమునందునుండియు జగంబును గాంచుచు కష్టమీడ్చుచున్
గగనము పాపభారమని గాంచక నించుక కూర్మిలేకయే
సుగమము గాదటన్న పురుషోత్తమ వందిత మల్లికార్జునా---25

తల్లినిబోలు చందమతి దైన్యము నొందిన భక్తకార్చకున్
మెల్లగ జేరదీసి మము మేరునగాగ్రము జేరవేతువో
చల్లని తెల్లనయ్య నగచాపుడ చంద్రిలు వార్త రక్షకా
యుల్లములుల్లసిల్లగ నయోనిజుడండగు మల్లికార్జునా---26

కాలునికైన జంకనని కౌగిలి లింగము హత్తుకున్న, కా
పాలికి దేవళంబునగు పాపికి, తిన్ననికిన్ ఫణీంద్రుకున్
గాలికి నేలకున్ దివికి కాలముకైనను మోక్షమిచ్చె నీ
శూలికి బేలబత్తుడను చూడర దల్చెద మల్లికార్జునా---27

రావణ దర్పహారి చితిరాట్ స్థల సంస్థిత మాధవార్చితా
పావన పన్నగాభరణ ఫాల విలోచన పంచ వక్త్రుడా
దీవెన లీయదక్షుడవు దీక్ష తపోస్థితి నుండువాడ స
ద్దేవ మహానుభావ పరదేవత భర్గ్యుడ మల్లికార్జునా---28

దక్షసుయజ్ఞనాశ సతిదైవమ దక్షుడ వప్రమేయుడౌ
పక్షితురంగవందితుడు బ్రధ్నుడు భైరవు డంబరాంబరున్
రక్షకు నందివర్ధనుని త్ర్యంబకు నక్షతు కంజలుల్ జగ
ద్రక్షక మోక్షభిక్షనిడు దండధరాంతక మల్లికార్జునా---29

ఆదియు మధ్యమంతయును నంతమునీవని భక్తకోటికిన్
మోదము, నుద్ధరింతువని మ్రొక్కితి జిక్కితి నీదు నానకున్
నీదయ మేరువంతయని నీలగళా యెద నిచ్చివైచితిన్
కాదనబోకు బ్రోవు కరికాలుల గాచిన మల్లికార్జునా---30

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు::ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956
------



## చట్టం సాహితీ లోకం

95814 19999

### మంగళ కర రూప శ్రీ ఆంజనేయా



మంగళకర రూప శ్రీ ఆంజనేయా
మల్లెలతో పూజింతు మా ఆంజనేయా
అంజని తపయా ఓ వీరాంజనేయా
అతులిత బలధామ అసుర సంహారా

శ్రీరామ దూతవు శ్రీ అంజనేయా
సౌమిత్రిని రక్షించిన ఓ ధీరాంజనేయా
కేసరి నందన వర ఆంజనేయా
శంకర వర పుత్ర మా ఆంజనేయా

జలధిని లంఘించిన మహావీరాంజనేయా
లంకిణిని గూల్చిన మహాబలశూరా
అక్షయుని హతమొనరించితివయ్యా
అశోకవనమును జేరితివయ్యా

సీతకు రామకథ వినిపించితివయ్యా
రాముని ఉంగరం జూపితివయ్యా
చూడామణిని తీసుకుంటివయ్యా
లంకను గాల్చిన పరాక్రముడవయ్యా

శ్రీరాముని మెప్పును పొందితివయ్యా
వారధిని కట్టించితివయ్యా

రామ రావణ పోరు జరిగిందయ్యా
రావణుడు హతము ఐపోయినాడయ్యా

సీత చేసెను అగ్ని ప్రవేశము
అందుకు నీవు వగచితివయ్యా
సీతారాములు అయోధ్యకు చేరగ
శ్రీరామ పట్టాభిషేకం జరిగిందయ్యా

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

# బాలీవుడ్‌లోకి కిరణ్ అబ్బవరం



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లో మరో భారీ అడుగు వేయబోతున్నారు. 'క' చిత్రంతో పాన్-ఇండియా స్థాయిలో తన సత్తా చాటిన కిరణ్, ఇప్పుడు బాలీవుడ్ ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా నిర్మాణంలో ఒక భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు సంతకం చేసినట్లు తెలుస్తుంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని జీ స్టూడియోస్ అధినేత ఉమేష్ బన్సాల్‌తో కలిసి ప్రేరణ అరోరా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా, కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ సంస్కృతి మరియు పురాణాల నేపథ్యంలో సాగే ఒక అద్భుతమైన మైథాలజీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమా కోసం మేకర్స్ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించబోతున్నారు. గ్రాండ్ విజువల్స్ మరియు హై టెక్నికల్ వాల్యూస్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ చిత్రం రూపొందనుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సెప్టెంబర్ నెల నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని చిత్ర బృందం నిర్ణయించినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం బాలీవుడ్ లేదా టాలీవుడ్‌కు చెందిన ఒక అగ్ర నటిని హీరోయిన్‌గా ఎంపిక చేసే ప్రక్రియలో చిత్ర యూనిట్ ఉంది. భక్తి, భావోద్వేగాలు, డ్రామా మరియు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌ల కలయికతో ఈ కథ ఉండబోతోందని, ప్రేక్షకులకు ఇది ఒక సరికొత్త దృశ్యకావ్యాన్ని అందిస్తుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సినిమా టైటిల్, దర్శకుడు మరియు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. 'క' సినిమా విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కిరణ్ అబ్బవరం, ఈ గ్లోబల్ ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద తనదైన ముద్ర వేయాలని సిద్ధమవుతున్నారు.

# కొచ్చెడైయాన్ నిర్మాతకు మద్రాస్ హైకోర్టు నోటీసులు

**యాడ్ బ్యూరోకు రెండున్నర కోట్లు చెల్లించాలని ఆదేశం**




చెక్ బౌన్స్ కేసులో 'కొచ్చడైయాన్' సినిమా (తెలుగులో 'విక్రమసింహ') నిర్మాతకు మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. యాడ్ బ్యూరో సంస్థకు నాలుగు వారాల్లో రూ.2.5కోట్లు చెల్లించాలని లేదంటే ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది. రజనీకాంత్ కథానాయకుడిగా ఆయన కుమార్తె సౌందర్య దర్శకత్వంలో 2014లో వచ్చిన 3డీ మోషన్ క్యాప్చర్ మూవీ 'కొచ్చడైయాన్'. దీపిక పదుకొణె కథానాయిక. ఈ సినిమా నిర్మాణ పనులకు బెంగళూరుకి చెందిన యాడ్ బ్యూరో అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ డైరెక్టర్లలో ఒకరైన మురళీమనోహర్ రుణం తీసుకున్నారు. తిరిగి చెల్లింపుల్లో భాగంగా 2014లో మురళీమనోహర్ యాడ్ బ్యూరో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అబిర్ చంద్ నహర్‌కు రూ.5 కోట్ల చెక్ ఇచ్చారు. అది బౌన్స్ కావడంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. మొదట ఈ కేసులో మురళీ మనోహర్‌కు ట్రయిల్ కోర్టు ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఆయన మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఇచ్చిన గడువులోపు యాడ్ బ్యూరో అడ్వ్టంల్గ÷జింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.2.5 కోట్లు చెల్లించాలని లేదంటే జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆదేశించింది.

## చట్టం చిత్రం

# జోర్డాన్‌లో డ్రాగన్ యాక్షన్ సీన్స్ షూటింగ్





టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్-డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' సినిమాపై అభిమానుల్లో రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జోర్డాన్‌లో జరుగుతోంది. అక్కడ ఎన్టీఆర్‌పై అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఈ యాక్షన్ ఎపిసోడ్ పూర్తయిన వెంటనే ఓ స్పెషల్ సాంగ్‌ను షూట్ చేయనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆ పాటలో ఎన్టీఆర్ స్టెప్స్‌తో పాటు హీరోయిన్ రుక్మిణీ వసంత్ గ్లామర్ ప్రధాన ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ప్రశాంత్ నీల్ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సాంగ్‌ను కూడా గ్రాండ్ లెవల్‌లో తెరకెక్కించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలిచే అవకాశముంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని యూనిట్ చెబుతోంది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా నిలవాలని ప్రశాంత్ నీల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడని సమాచారం. అందుకే స్క్రిప్ట్ దశలోనే ఆయన చాలా సమయం కేటాయించాడట. కథ, స్క్రీన్‌ప్లే, యాక్షన్ బ్లాక్స్ అన్నింటినీ అత్యంత జాగ్రత్తగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన సంగీతం ఇప్పటికే ప్రశాంత్ నీల్ సినిమాలకు భారీ ప్లస్ పాయింట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్రలో కనిపించనుండటం మరో ప్రత్యేకత. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న 'డ్రాగన్' సినిమాను ఈ ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.

# వారణాసిలో ప్రియాంక పాత్ర

**రాజమౌళి సినిమాలంటే ఇష్టమన్న నిక్**

ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా నటిస్తోన్న చిత్రం 'వారణాసి'లో ప్రియాంక చోప్రా.. మందాకిని అనే ప్రధాన పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రియాంక ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై ఆమె భర్త నిక్ జోనస్ మొదటిసారి స్పందించారు. ఈ సినిమా గురించి ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. తను 14 నెలల నుంచి ఓ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉంది. 'ఆర్ఆర్ఆర్' లాంటి గొప్ప చిత్రాన్ని రూపొందించిన రాజమౌళి దీన్ని రూపొందిస్తున్నారు. ఆయన నుంచి వస్తోన్న మరో భారీ చిత్రమిది. అద్భుతంగా ఉండనుందని నమ్ముతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిక్ భారతీయ చిత్రాల గురించి మాట్లాడారు. తనకు ఇండియన్ సినిమాలు అంటే ఎంతో ఇష్టమన్నారు. గొప్ప చిత్రాలు ఉన్నాయని కొనియాడారు. భారతీయ సంగీతమన్నా అభిమానమన్నారు. భారత్‌లో ఉమ్మడి కుటుంబవ్యవస్థ ఉందని అది తనకు చాలా ఇష్టమన్నారు. ఏదైనా వేడుక జరిగినప్పుడు అందరూ కలిసి సరదాగా ఉంటారని తెలిపారు. 'వారణాసి' విషయానికొస్తే.. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ మూవీ 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది.



# విశ్వంభరకు ప్రత్యేకంగా టైటిల్ కార్డ్స్

మెగాస్టార్ చిరంజీవి, వశిష్ట కాంబినేషన్‌లో రాబోతున్న సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టైటిల్ కార్డ్స్ విషయంలో దర్శకుడు వశిష్ట తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన 'లియో' సినిమా తర్వాత యానిమేటెడ్ టైటిల్ కార్డ్స్ వేయడం అనేది ఒక ట్రెండ్‌గా మారిపోయిందన్న సంగతి తెలిసిందే, అయితే తన సినిమా కోసం ఆ రొటీన్ ఫార్ములాను ఫాలో అవ్వడం తమకు ఇష్టం లేదని వశిష్ట క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ ట్రెండ్‌ను బ్రేక్ చేస్తూ 'విశ్వంభర' కాన్సెప్ట్‌ను ప్రతిబింబించేలా ఏకంగా ఎనిమిది రకాల ప్రత్యేకమైన మెగాస్టార్ టైటిల్ కార్డ్ డిజైన్స్‌ను చిత్ర బృందం రూపొందించినట్లు తెలుస్తుంది. పంచభూతాల నేపథ్యంలో సాగే ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ప్రతి టైటిల్ కార్డ్ ఒక ప్రత్యేకమైన ఎలిమెంట్‌ను ప్రేక్షకులకు పరిచయం చేయబోతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో, చిరంజీవి ఇమేజ్‌ను మరో లెవల్‌లో చూపిస్తూ ఈ కార్డ్స్ డిజైన్ చేయబడ్డాయి. కేవలం టైటిల్ కార్డ్స్ కోసమే దర్శకుడు ఇంతటి కసరత్తు చేశారంటే, వెండితెరపై సినిమా ఏ స్థాయి విజువల్ వండర్‌గా ఉండబోతుం దోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త సంచలనాలు సృష్టించడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.



# చట్టం స్పోర్ట్స్

## ఫిబ్రవరి 15న భారత్, పాకిస్తాన్ జట్ల పోరు!



తప్పని పరిస్థితుల్లో పాకిస్తాన్ తోక ముడిచింది. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా చివరికి తన నిర్ణయం మార్చుకోవలసి వచ్చింది. పాకిస్తాన్ ప్రభుత్వం తమ జట్టు టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడదని ఫిబ్రవరి 1న ప్రకటించింది. కొన్ని రోజుల హైడ్రామా తర్వాత, పాకిస్తాన్ జట్టు టీమిండియాతో మ్యాచ్ ఆడుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదట పాక్ కి 3 కండీషన్లు పెట్టింది. అయితే ×జజ వాటిని అంగీకరించలేదు. దాంతో చివరికి పాకిస్తాన్ ప్రభుత్వం, పీసీబీ దిగి రావాల్సి వచ్చింది. ఇప్పుడు భారత్, పాకిస్తాన్ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులు ఎదురుచూస్తున్నారు. టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ ఆసియా జట్లు గ్రూప్-ాలో ఉన్నాయి. భారత్ తన మొదటి మ్యాచ్‌లో అమెరికా (ఖూూ)ని ఓడించగా, నెదర్లాండ్స్‌తో జరిగిన తన మొదటి మ్యాచ్‌లో పాకిస్తాన్ విజయం సాధించింది. పాకిస్తాన్ నెక్ట్స్ మ్యాచ్ అమెరికాతో తలపడనుంది. భారత్ గురువారం నాడు తమ రెండో మ్యాచ్ నమీబియాతో ఆడనుంది. తమ మూడవ మ్యాచ్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు ఢీకొంటాయి. మైదానం బయట మాటల తూటాలు పేల్చుతున్న పాక్ జట్టు మ్యాచులో ఏం చేస్తుంది, ఎలాంటి ప్రదర్శన చేస్తుంది అనేది ఆసక్తికరంగా మారింది. టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్, పాకిస్తాన్ జట్ల పోరు 27వ మ్యాచ్ అవుతుంది. ఈ మ్యాచ్ ఆదివారం (ఫిబ్రవరి 15న) ఐసీసీ షెడ్యూల్ చేసింది. భారత్, పాక్ మధ్య మ్యాచ్ తటస్థ వేదికలో జరుగుతుంది. గత కొన్నేళ్లుగా పాక్ లో మ్యాచులు ఆడటం లేదు. అయితే ఐసీసీ ఈవెంట్లలో మాత్రం ×జజ ఈవెంట్స్‌లో భారత్ లో మ్యాచ్‌లు నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ తరువాత పాక్ జట్టు భారత్ రావడానికి నిరాకరిస్తోంది. భారత్ సైతం పాక్ తో స్వదేశంలో మ్యాచులకు సిద్ధంగా లేదు. టీ20 వరల్డ్ కప్ లో ఈ జట్లు తటస్థ వేదిక అయిన కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరుగుతుంది. ఈసారి పొట్టి ప్రపంచ కప్‌ను భారత్, శ్రీలంక జట్లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఫిబ్రవరి 15న టీ20 ప్రపంచ కప్‌లో మొత్తం 3 మ్యాచ్‌లు ఉన్నాయి. టీమిండియా, పాకిస్తాన్ మ్యాచ్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ 6:30 గంటలకు వేస్తారు. భారత్, పాక్ మ్యాచ్ కనుక వీకెండ్ అందులోనూ ఆదివారం వచ్చేలా ఐసీసీ షెడ్యూల్ చేసింది. ఈ మ్యాచ్ బ్రేక్ 10 సెకన్ల యాడ్ సైతం ఐసీసీకి కోట్లలో ఆదాయం సమకూరుస్తుంది. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో భారత్, పాకిస్తాన్ టీ20 ప్రపంచ కప్ మ్యాచ్ లైవ్ ఇస్తారు. రాత్రి 7 గంటలకు ఈ ఉత్కంఠభరిత పోరు ప్రారంభం కానుంది.

## రోహిత్, కోహ్లీలకు భారీ షాక్ ఇచ్చిన బీసీసీఐ

భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025-26 సీజన్‌కు (అక్టోబర్ 1, 2025 నుండి సెప్టెంబర్ 30, 2026 వరకు) సంబంధించి టీమిండియా సీనియర్ పురుషులు, మహిళా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టులను సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈసారి బోర్డు తన కాంట్రాక్ట్ విధానంలో అనూహ్య మార్పులు చేస్తూ సీనియర్ ఆటగాళ్లకు షాక్ ఇచ్చింది. ఈ ఏడాది బీసీసీఐ తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం 'గ్రేడ్ ఏం' ) కేటగిరీని పూర్తిగా తొలగించడం. గత సీజన్ వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలు ఈ టాప్ గ్రేడ్‌లో ఉండేవారు. అయితే, తాజా జాబితాలో దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను గ్రేడ్-బి కి తగ్గించారు. కారణం ఇదే: రోహిత్, కోహ్లీలు ఇప్పటికే టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి, ప్రస్తుతం కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. మూడు ఫార్మాట్లలో ఆడే ప్లేయర్లకు మాత్రమే అత్యున్నత గ్రేడ్ ఇవ్వాలనే నిబంధనతో ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాంట్రాక్టుల్లో గ్రేడ్-ఏ అత్యున్నత కేటగిరీగా ఉంది. ఇందులో కేవలం ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే చోటు దక్కింది. టెస్టులు మరియు వన్డేలకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టిన గిల్, గ్రేడ్-బి నుండి గ్రేడ్-ఏకి ప్రమోషన్ పొందాడు. జస్ప్రీత్ బుమ్రా: స్టార్ పేసర్ బుమ్రా తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

**రవీంద్ర జడేజా:**
సీనియర్ ఆల్‌రౌండర్ జడేజా కూడా గ్రేడ్-ఏలోనే కొనసాగుతున్నారు.



### గ్రేడ్ల వారీగా ఆటగాళ్ల జాబితా:

**గ్రేడ్-బి:**
రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, శ్రేయస్ అయ్యర్.

**గ్రేడ్-సి:**
తెలుగు ఆటగాళ్లు తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డితో పాటు అక్షర్ పటేల్, సంజు శాంసన్, రింకూ సింగ్, శివమ్ దూబే, అర్షదీప్ సింగ్, అభిషేక్ శర్మ వంటి 16 మందికి చోటు దక్కింది.

వెటరన్ పేసర్ మహ్మద్ షమీకి ఈసారి వార్షిక కాంట్రాక్టులో చోటు దక్కలేదు. మహిళా విభాగంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ గ్రేడ్-ఏలో కొనసాగగా, అద్భుత ప్రదర్శన చేసిన జెమీమా రోడ్రిగ్స్ గ్రేడ్-బి నుండి గ్రేడ్-ఏకి ప్రమోషన్ పొందింది. గతేడాది 34 మందికి కాంట్రాక్టులు ఉండగా, ఈసారి ఆ సంఖ్యను 30 మందికి తగ్గించింది.

## నమీబియాపై 7 వికెట్ల తేడాతో నెదర్లాండ్స్ విజయం

టీ20 వరల్డ్?కప్?లో నెదర్లాండ్స్? బోణీ కొట్టింది. ఢిల్లీ వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్?లో 7 వికెట్ల తేడాతో నెగ్గింది. నమీబియా నిర్దేశించిన 157 పరుగుల లక్ష్యాన్ని నెదర్లాండ్స్ 3 వికెట్లు కోల్పోయి 18 ఓవర్లలోనే ఛేదించింది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో బాస్ డి లీడే (72 పరుగులు, 48 బంతుల్లో) హాఫ్ సెంచరీతో అదరగొట్టగా, కొలిన్ (32 పరుగులు), మైకెల్ లెవిట్ (28 పరుగులు) రాణించారు. నమీబియా బౌలర్లలో బెర్నాండ్, రుబెన్, జాన్ నికోల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఆల్?రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన నెదర్లాండ్ ప్లేయర్ బాస్ డి లీడేకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 156 పరుగులు చేసింది. జాన్ నికొల్ (42 పరుగులు) టాప్ స్కోరర్. జాన్ ఫ్రైలింక్ (30 పరుగులు), జేజే స్మిత్ (22 పరుగులు) రాణించారు. కెప్టెన్ ఎరాస్మస్ (18 పరుగులు, 9 బంతుల్లో) వేగంగా ఆడే క్రమంలో ఔటయ్యాడు. మిగిలిన బ్యాటర్లు స్టీన్?కాంప్ (6 పరుగులు), జేనె గ్రీన్ (9 పరుగులు), రుబెన్ (9 పరుగులు), లీచర్ (6 పరుగులు), విల్లెమ్ (4 పరుగులు)



విఫలమయ్యారు. నెదర్లాండ్స్ బౌలర్లలో వాన్ బీక్, బాస్ డి లీడ్ చెరో 2, క్లాసిన్, ఆర్యన్ దత్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. టీ20 వరల్డ్?కప్?లో నెదర్లాండ్స్?కు ఇది 11వ విజయం. అసోసియేటెడ్ (టెస్టు హోదా లేని జట్లు) జట్లలో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా నెదర్లాండ్స్ అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. ఈ లిస్ట్?లో నెదర్లాండ్స్? తర్వాత స్థానంలో స్కాట్లాండ్ ఉంది. ఆ జట్టు 8 విజయాలతో రెండో ప్లేస్?లో కొనసాగుతోంది. కాగా, ఈ ప్రపంచకప్ టోర్నమెంట్?లో నెదర్లాండ్స్ తొలి మ్యాచ్?లో విజయం అంచల దాకా వెళ్లింది. కొలంబో వేదికగా ఈ నెల 07న పాకిస్థాన్? ఢీ కొట్టిన నెదర్లాండ్స్? దాదాపు ఆ జట్టును ఓడించినంత పని చేసింది. ఆ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ 19.5 ఓవర్లలో 147 ఆలౌట్ అయ్యింది. అయితే అనంతరం రెండో ఇన్నింగ్స్?లో మంచి బౌలింగ్?తో పాకిస్థాన్?ను నిలువరించింది. 24 బంతుల్లో 34 పరుగులు చేయాల్సిన దశలో సులువుగా పాక్ విజయం సాధిస్తుందని భావించారు. కానీ 17వ ఓవర్లో 1 పరుగే ఇచ్చి 1 వికెట్ తీశాడు లోగన్. దీంతో సమీకరణం 18 బంతుల్లో 33 పరుగులుగా మారింది. 18వ ఓవర్లోనూ 4 పరుగులే రావడంతో చివరి రెండు ఓవర్లలో పాక్? విజయానికి 29 పరుగులు అవసరం అయ్యాయి. దీంతో నెదర్లాండ్స్ సంచలనం చేయడం పక్కా అని భావించారు. కానీ, 19వ ఓవర్లో ఫహీమ్ అష్రఫ్ 3 సిక్స్?లు, ఒక ఫోర్?తో 24 పరుగులు బాది మ్యాచ్?ను తమవైపునకు తిప్పుకున్నాడు. ఆఖరి ఓవర్లో తొలి బంతికి సింగిల్, మూడో బంతికి ఫోర్ రావడంతో పాక్ నెగ్గింది. అలా గెలుపు అంచులదాకా వెళ్లిన నెదర్లాండ్స్ తృటిలో మిస్ చేసుకుంది. కానీ తాజా మ్యాచ్?లో ఎలాంటి పొరపాట్లు చేయకుండా చివరి దాకా కసిగా ఆడి విజయం సాధించింది. ఇక ఈ టోర్నలో నెదర్లాండ్స్ తమ తదుపరి మ్యాచ్ ఈనెల 13న యూఎస్ఏతో తలపడాల్సి ఉంది.

## యూఏఈపై 10 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ విజయం



టీ20 ప్రపంచకప్ 2026లో న్యూజిలాండ్ జట్టు మరోసారి తన ఆటతీరుతో అదరగొట్టింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో కివీస్ ఓపెనర్లు టిమ్ సిఫర్ట్, ఫిన్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి జట్టుకు 10 వికెట్ల భారీ విజయాన్ని అందించారు. చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా మంగళవారం జరిగిన ఈ పోరులో న్యూజిలాండ్ ఏకపక్షంగా ఆధిపత్యం చాటింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. ఓపెనర్లు మహమ్మద్ వసీమ్, అలీషాన్ షరాఫు జట్టుకు మంచి ఆరంభం ఇచ్చారు. కివీస్ బౌలర్లకు చుక్కలు చూపించిన ఆ జోడీ పవర్‌ప్లేలోనే బౌండరీలు రాబట్టింది. ముఖ్యంగా వసీమ్ దూకుడుగా ఆడుతూ బౌలర్లపై ఒత్తిడి తెచ్చాడు. వసీమ్ 45 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో అజేయంగా 66 పరుగులు చేశాడు. షరాఫు 47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 55 పరుగులు సాధించి అర్ధ శతకం పూర్తి చేశాడు. వీరిద్దరి భాగస్వామ్యంతో యూఏఈ గౌరవప్రదమైన స్కోరు సాధించింది. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినా చివరి ఓవర్లలో వేగంగా పరుగులు జోడించి 173 పరుగుల లక్ష్యాన్ని నిలబెట్టగలిగింది. 174 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఓపెనర్లు మాత్రం ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వలేదు. టిమ్ సిఫర్ట్, ఫిన్ అలెన్ ఇద్దరూ ఆరంభం నుంచే దాడి ధోరణి ప్రదర్శించారు. ఫోర్లు, సిక్సర్లతో బౌండరీల వర్షం కురిపిస్తూ స్కోరు బోర్డును వేగంగా నడిపించారు. సిఫర్ట్ కేవలం 42 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 89 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరోవైపు అలెన్ 50 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 84 పరుగులు సాధించాడు. ఇద్దరూ పోటీగా ఆడుతూ యూఏఈ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చాటారు. సిఫర్ట్ 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, అలెన్ 27 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. వీరిద్దరి మధ్య 175 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొంది. ఇది టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఏ వికెట్‌కైనా నమోదైన అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. ఈ రికార్డు స్టాండ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చేశారు. కేవలం 15.2 ఓవర్లలోనే ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించి న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది.వ యూఏఈ బౌలర్లలో లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ హైదర్ అలీ తప్ప మరెవరూ ప్రభావం చూపలేకపోయారు. ఎక్కువగా లెంగ్త్ బాల్స్ వేయడంతో కివీస్ బ్యాటర్లు వాటిని సులభంగా బౌండరీలకు తరలించారు. అలెన్ తన ఇన్నింగ్స్‌లో టీ20 అంతర్జాతీయాల్లో 100 సిక్సర్ల మైలురాయిని కూడా అందుకోవడం మరో ప్రత్యేకత. ఈ విజయంతో న్యూజిలాండ్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలిచి పాయింట్ల టేబుల్?లో తన స్థానం బలోపేతం చేసుకుంది. గత ఎడిషన్‌లో నిరాశపరిచిన కివీస్ ఈసారి మాత్రం గట్టి హెచ్చరికలు పంపుతున్నట్టు కనిపిస్తోంది.

మరోవైపు టోర్నీలో ఇదే తొలి మ్యాచ్ ఆడిన యూఏఈకి ఇది కఠినమైన పాఠమైంది. తదుపరి మ్యాచ్‌ల్లో మెరుగైన ప్రదర్శన ఇవ్వాలంటే బౌలింగ్‌లో మార్పులు అవసరమని స్పష్టమైంది. మొత్తంగా చూస్తే, చెన్నైలో అభిమానులు న్యూజిలాండ్ ఓపెనర్ల సుడిగాలి ఇన్నింగ్స్‌ను ఆస్వాదించారు. సిఫర్ట్-- అలెన్ జోడీ సృష్టించిన రికార్డు భాగస్వామ్యం ఈ మ్యాచ్‌ను చిరస్మరణీయంగా మార్చింది. టీ20 ప్రపంచకప్‌లో కివీస్ టైటిల్ రేసులో బలమైన పోటీదారులని ఈ విజయం మరోసారి చాటిచెప్పింది.

## గంభీర్, సూర్యకుమార్ విజ్ఞప్తిని తిరస్కరించిన బీసీసీఐ



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో ఆటగాళ్లకు బీసీసీఐ పెట్టిన కండిషన్స్‌ను సడలించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ చేసిన విజ్ఞప్తికి బోర్డు నిరాకరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మెగా టోర్నీ సందర్భంగా కుటుంబ సభ్యులను తమతో అనుమతించాలని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన రిక్వెస్ట్‌ను బీసీసీఐ తిరస్కరించింది. జట్టు ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. గతేడాది బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పరాజయం తర్వాత బీసీసీఐ ఆటగాళ్లకు 10 కండిషన్స్‌తో కూడిన గైడ్‌లైన్స్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ప్రధానంగా విదేశీ పర్యటనలు, సిరీస్‌ల సందర్భంగా ఆటగాళ్లతో కుటుంబ సభ్యులు ఉండటాన్ని నిషేధించింది. 45 రోజుల కంటే ఎక్కువ సాగే పర్యటనల్లోనే కుటుంబ సభ్యులను కేవలం 15 రోజులకు మాత్రమే అనుమతించింది. అయితే ఆటగాళ్లు తమ సొంత ఖర్చుతో కుటుంబ సభ్యుల ప్రయాణానికి, బసకు ఏర్పాట్లు చేసుకోవచ్చు. కానీ ఒకే హోటల్ గదిలో ఉండకూడదు. ఆటగాళ్లందరూ తప్పనిసరిగా టీమ్ బస్సులోనే ప్రయాణించాలి. లోకల్ మ్యాచ్‌లు ఉన్నా కూడా సొంత వాహనాలు వాడకూడదు. ఆటగాళ్ల వ్యక్తిగత మేనేజర్లు, ఏజెంట్లు లేదా ప్రైవేట్ చెఫ్‌లను కూడా టీమ్ హోటల్‌లోకి అనుమతించరు. మ్యాచ్‌ల మధ్య జరిగే అనధికారిక సమావేశాలకు ఆటగాళ్లందరూ తప్పనిసరిగా హాజరు కావాలి అనే నిబంధనలను బీసీసీఐ తీసుకొచ్చింది. ఓ జాతీయ ఛానెల్ రిపోర్ట్ ప్రకారం.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా మేనేజ్‌మెంట్.. ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ సతీమణులు, కాబోయే భార్యలను ప్రపంచకప్ సమయంలో తమతో ఉండటానికి అనుమతి కోరింది. అయితే ఈ విన్నపాన్ని బీసీసీఐ తిరస్కరించింది. అనధికారిక జట్టు సమావేశాలకు హాజరుకాకుండా కుటుంబ సభ్యులతో సమయం గడపడానికి చాలా మంది ఆటగాళ్లు ప్రాధాన్యత ఇవ్వడంతోనే ఈ నిషేధం విధించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. భారత జట్టు అన్ని స్వదేశీ మ్యాచ్‌లను ముంబై, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్, ఢిల్లీలో ఆడుతుంది. పాకిస్థాన్‌తో జరిగే ఏకైక మ్యాచ్ కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరగనుంది. ఒకవేళ నాకౌట్‌లో దాయాది జట్టుతో మళ్ళీ తలపడితే, డిఫెండింగ్ ఛాంపియన్ కొలంబోకు ప్రయాణించాల్సి ఉంటుంది.

## కెనడాపై దక్షిణాఫ్రికా విజయం

టీ20 ప్రపంచకప్‌లో భాగంగా కెనడాతో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా 7 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 214 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 156 పరుగులకే పరిమితమైంది. నవ్‌నీత్ దలివాల్ (64 పరుగులు), హర్ష్ థాకెర్ (33 పరుగులు) చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో ఎంగ్డి 4 వికెట్లు పడగొట్టాడు. రబాడా, మార్కో యాన్సన్, బాష్ తలో వికెట్ తీశారు. భారీ ఛేదనలో కెనడాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఇన్నింగ్స్ తొలి బంతికే దిల్ప్రీత్ బజ్వా (0) డకౌట్ అయ్యాడు. ఆ తర్వాత మూడో ఓవర్ మూడో బంతికి మరో ఓపెనర్ యువరాజ్ సమ్రా (12 పరుగులు) కూడా పెవిలియన్?కు చేరిపోయాడు. ఓపెనర్లిద్దరినీ ఎంగ్డి ఔట్ చేశాడు. వన్? డౌన్?లో వచ్చిన నికోలస్ కిర్టన్ (4 పరుగులు), తర్వాత శ్రేయస్ మొవ్వ (9 పరుగులు) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. కిర్టన్?ను ఎంగ్డీ ఔట్ చేయగా, మొవ్వను రబాడా పెవిలియన్ చేర్చాడు. దీంతో కెనడా 45 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో కెనడా పోటీ అయినా ఇస్తుందా? అన్న సందేహాలు వచ్చాయి. కానీ, ఆ జట్టు బ్యాటర్లు ధలివాల్, హర్ష్ గొప్పగా పోరాడారు. ఈ ఇద్దరూ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ స్కోర్ బోర్డును ముందుకు నడిపించారు. ఐదో వికెట్?కు 69 పరుగులు జోడించారు. ఈ క్రమంలోనే ధలివాల్ హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఇక చివర్లో సౌతాఫ్రికా బౌలర్లు విజృంభించడంతో మళ్లీ కెనడా వికెట్లు కోల్పోయింది. అయినప్పటికీ ఓవర్లన్నీ ఆడి ఆలౌట్? కాకుండా 156 పరుగులు చేసింది. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్? చేసిన సౌతాఫ్రికా భారీ స్కోర్ సాధించింది. కెప్టెన్ మార్క్రమ్ (59 పరుగులు, 32 బంతుల్లో) మెరుపు ఇన్నింగ్స్?తో రెచ్చిపోగా, మరోవైపు క్వింటన్ డికాక్ (25 పరుగులు) నెమ్మదిగా ఆడుతూ వికెట్ పడకుండా చూశాడు. దీంతో పవర్‌ప్లేలోనే సౌతాఫ్రికా వికెట్ నష్టపోకుండా 65 పరుగులు చేసింది. తర్వాత డికాక్‌ను స్పిన్నర్ దిల్‌ప్రీత్ ఔట్ చేసి కెనడాకు తొలి బ్రేక్ ఇచ్చాడు. డికాక్ ఔటైనా జోరు తగ్గని మార్క్రమ్ 28 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఫలితంగా సఫారీ జట్టు 10 ఓవర్లకే 100 పరుగుల మార్కు దాటేసింది. వన్? డౌన్?లో వచ్చిన ర్యాన్ రికిల్?టన్ (33 పరుగులు) కూడా రాణించడంతో సఫారీ జట్టు 11 ఓవర్లు ముగిసేసరికి 126/1తో నిలిచింది. ఆ తర్వాత స్పిన్నర్ అన్ష్ పటేల్ స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు పడగొట్టి సౌతాఫ్రికాను గట్టి దెబ్బతీశాడు. ముందు మార్క్రమ్, ఆ తర్వాత రికిల్‌టన్, బ్రెవిస్ (6 పరుగ్లు)ను పెవిలియన్ చేర్చాడు. కానీ ఆ తర్వాత వచ్చిన మిల్లర్ (39 పరుగులు, 23 బంతుల్లో), స్టబ్స్ (34 పరుగులు) విధ్వంసం సృష్టించడంతో సౌతాఫ్రికా 213 పరుగులు భారీ స్కోర్ సాధించింది. కాగా, ఆ జట్టుకు చివరి 37 బంతుల్లో 75 పరుగులు వచ్చాయి.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999